విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   ఆదివారం 3 నవంబర్ 2024   పేజీలు :4 వెల : 2.00


## తెలంగాణలో ప్రతి ఇంటికీ ఈ స్టిక్కర్..

# ఉంటేనే లెక్కలోకి వస్తారు




సమగ్ర సర్వేలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల లెక్కలు తీస్తున్నారు. శుక్రవారం అన్ని గ్రామాల్లో విలేజ్? సెక్రటరీల నుంచి ఎంపీడీవోల స్థాయి వరకు అధికారులంతా ఇండ్లకు నంబరింగ్ ఇచ్చే పనిలో నిమగ్నమయ్యారు.సెక్రటరీలు, ఆశా వర్కర్లు, అంగన్?వాడీ వర్కర్లు, టీచర్లు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించారు. ఈ స్టిక్కర్ పై యజమాని పేరు, ఇంటి నంబర్, వార్డు వివరాలు రాశారు. వీటి ఆధారంగా ఎన్యుమరేటర్లు నవంబర్ 9 నుంచి కుల గణన వివరాలు సేకరించనున్నట్టు అధికారులు ప్రకటించారు. కాగా, కులగణన బాధ్యతను ప్రభుత్వం టీచర్లకు అప్పగించిన నేపథ్యంలో తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టిక్కర్లు అంటించడం ఆపేయాలని పంచాయతీ ఆఫీసర్లకు ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది.సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో 80 వేల మంది సేవలను వినియోగించుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇందులో ప్రధానంగా స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రైమరీ స్కూల్ టీచర్లు, హెడ్మాస్టర్లు ఉండబోతున్నారు. మూడు వారాలపాటు ఈ సర్వే చేయనున్నారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లలో దాదాపు సగం, అంటే 40వేల మంది టీచర్లే. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు కుల గణన సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేలో విద్యా శాఖ పరిధిలోని ప్రైమరీ స్కూల్ టీచర్లతో పాటు ఎంఆర్?సీ సిబ్బంది, ఎయిడెడ్ నాన్ టీచింగ్ సిబ్బంది సేవలను వినిగియోచుకోనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొత్తం 80వేల మందిలో మెజార్టీగా టీచర్ల సేవలను వినియోగించుకుంటామని, వారితోపాటు తహసీల్దార్, ఎండీఓ, ఎంపీఓ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్ల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. స్కూళ్లలో బోధనకు ఇబ్బంది కలగకుండా ముసాయిదా రూపొందించామని పేర్కొన్నారు. ఇంటింటి సర్వే నిర్వహణ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముందుగానే టీచర్ల సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్వేకు సంపూర్ణ మద్దతిస్తామని, తాము పాల్గొంటామని టీచర్ల సంఘాలు ప్రకటించాయి. అందుకు తగ్గట్టుగా టీచర్ల సేవలను వినియోగించుకునేలా ప్లాన్ రూపొందించారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారులకు పలు సూచనలు చేసిన

# అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు ఎఫ్. పి. షాపులను ఆకస్మిక తనిఖీలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**రాజన్న సిరిసిల్ల/ కోనరావుపేట, నవంబర్ 2 ( మన వార్త ప్రతినిధి )** హౌస్ లిస్టింగ్ సర్వే లో ప్రతి కుటుంబం వివరాలు తప్పులు లేకుండా సేకరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డ్, అలాగే కోనరావుపేట మండలం కొలనూర్, ధర్మారంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలోని దాదాపు పది ఇండ్లలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా తేదీ 01.11.2024 నుండి 03.11.2024 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు.హౌ ఇక్కడ ఎస్డీసీ రాధాభాయ్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.నిబంధనలకు అనుగుణంగా సరుకులు ఇవ్వాలి.రేషన్ దుకాణాల్లో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులకు సరుకులు ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులోని రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. దుకాణంలో నిల్వ ఉన్న సరుకులు, రిజిస్టర్లు తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

## తెలంగాణ విద్యార్థులకు గుడ్న్యూస్..

# 6నుంచి ఒంటిపూట బడులు




తెలంగాణలో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే పనిచేయనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు ఇది వర్తిస్తుందని తెలిపింది. ఆయా స్కూళ్ల టీచర్లు మూడు వారాలపాటు కుల గణనలో పాల్గొంటారని, కాబట్టి ప్రాథమిక పాఠశాలలు మధ్యాహ్నం వరకే పనిచేస్తాయని పేర్కొంది. పాఠశాలలు ఒంటి గంట వరకే పనిచేసినా షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాల్సిందేనని ఆదేశించింది.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 3,414 మంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సేవలను కుల గణనకు వినియోగించుకుంటున్నట్టు ప్రభుత్వ పేర్కొంది. అలాగే, 6,256 మంది ఎమ్మార్సీ సిబ్బంది, టైపిస్ట్ రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ క్యాడర్లో ప్రభుత్వ, ఎంపీపీ, జడ్పీపీ, ఎయిడెడ్ స్కూళ్ల నుంచి దాదాపు 2 వేల మంది మినిస్టీరియల్ సిబ్బందిని సర్వేకు వినియోగించుకుంటున్నట్టు వివరించింది.స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుంచి 50 వేల మంది ఉద్యోగులు, అకౌంటెంట్, ఏఎన్ఎం, పీఈటీ వంటి కేసీబీవీ, యూఆర్ఎస్ నుంచి బోధనేతర సిబ్బంది సహా ఇంటింటి సర్వేలో పాల్గొంటారని వివరించింది. ప్రణాళిక విభాగం ఆదేశాలకు అనుగుణంగా ఎస్జీటీ, పీఎస్హెచ్ఎంలు సెలవు దినాల్లో రోజంతా ఎన్యుమరేటర్ విధుల్లో పాల్గొనాలని ఆదేశించింది. అయితే, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్జీటీలను ఎన్యుమరేటర్ విధులకు దూరంగా ఉంచింది. దీంతో హైస్కూళ్లు మాత్రం యథావిధిగా నడుస్తాయి.







మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పలువురు ప్రముఖులతో కలిసి గంగుల లక్ష్మీనర్సమ్మకు

## నివాళులు అర్పించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 2 ( మన వార్తా ప్రతినిధి)**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సోదరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులతో కలిసి స్వర్గీయ గంగుల లక్ష్మీనర్సమ్మకు ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర సమీప బంధువు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ గత నెల 22వతేదీన స్వర్గస్తులు కాగా,ఆమె దశదిన కర్మకాండ శనివారం కరీంనగర్ కేఎస్ఎల్ కన్వెన్షన్ హాలులో జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,వారి అన్నలు-వదినెలు కిషన్-శశిరేఖ, దేవేందర్-ఇందిర, తమ్ముడు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, చెల్లెలు-బావ శీలం సత్యనారాయణ - లక్ష్మీ, సమీప బంధువులు సుంకర బాలకిషన్,ఇషంపల్లి వెంకటేశ్వర్లు లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు,ఆమె కుమారులు సుధాకర్,వెంకన్న, తుంగపాటి మధు,బొమ్మరాతి వేణు,జెన్నాయికోడే చంద్రశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నోసా నవీన్ తదితరులు లక్ష్మీనర్సమ్మకు నివాళు లర్పించారు.అలాగే, గంగుల సమీప బంధువులు డాక్టర్ జే.ఏన్.వెంకట్-సునీత,బోరిగం విజయ్-మాధవి,వద్దిరాజు శ్రీనివాస్-శిల్ప,వద్దిరాజు నిఖిల్ చంద్ర,వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్,వద్దిరాజు రమేష్ తదితరులు లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లాస్థాయి విస్తృత సమావేశం..



**నవంబర్02బీ నడికూడ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)**
హన్మకొండ జిల్లా కార్యాలయం లో ఏఐసీసీ ఆదేశానుసారం టిపిసిసి పిలుపుమేరకు పరకాల నియోజకవర్గహా శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిహా ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి,రాజకీయ మరియు కులగనన సర్వేపై అవగాహన మరియు విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికూడ మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, నడికుడా జడ్పీటిసి సుమలత కర్ణాకర్ ,సీనియర్ నాయకులు కోడెపాక ఐలయ్య,నిట్టే బాలరాజ్, శ్రీనాథ్, గాజుల నాగరాజ్ నడికూడా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోడెపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన డా. మౌటం కుమారస్వామి ముదిరాజ్

**కమలాపూర్ నవంబర్ 02 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**



తెలంగాణ రాష్టంలో ఉన్న అత్యధిక శాతం జనాభా అయినా ముదిరాజ్ కులాన్ని బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా. మౌటం కుమారస్వామి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా రావుల జగదీశ్వర్ ప్రసాద్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ ని హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందచేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొందరు ముదిరాజ్ లకు కులవృత్తి లేదని దుష్ప్రచారం చేస్తున్నారని కానీ అది అవాస్తవమని ఏడ్గర్ తరుస్ట్రాన్ వ్రాసిన క్యాస్ట్ అండ్ ట్రైబ్స్ ఆఫ్ సాధ్రన్ ఇండియా అనే పుస్తకంలో ముదిరాజులు చేపలు పట్టే వృత్తి లోనే ఉన్నారని తెలిపారని కావున అవాస్తవలను నమ్మవద్దని కోరారు ముదిరాజ్ లను ముత్రాసి తెనుగోళ్లు బంటు కోలి అని వేరువేరు గా గణన చేయకుండా ఒకే ముదిరాజ్ సామాజిక వర్గంగా గుర్తించి చేపలు పట్టటమే ప్రధాన వృత్తిగా గుర్తించాలని పేర్కొన్నారు జీవో యమ్ ఎస్ నె 15ద్వారా ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ కు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మార్చారని కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ కి మార్చాలని ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి 75శాతం సబ్సిడీ తో రుణాలు మంజూరి చేయాలనీ కార్పొరేషన్ కు ముదిరాజ్ నే చైర్మన్ గా నియమించాలని కోరారు ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై లోడింగ్ తో ప్రయాణికులకు ఇక్కట్లు

**-కంట్లో నలత పడి గాయాల పాలు**



**శంకరపట్నం,నవంబర్ 02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా,శంకరపట్నం మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో ప్రధాన రహదారిని ఆనుకొని ఓ రైస్ మిల్లును నిర్మించారు. రైస్ మిల్ నిర్వాహకులు రోడ్డు వైపునకు ఊకగొట్టాలను నిర్మించి ఊక నిలువ చేస్తుండడంతో సరైన ఎత్తులో చుట్టూ ప్రహరీ లేక దారిన పోయే ప్రయాణికులకు కంటిలో నలుసు పడి ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా రోడ్డుపై పడి గాయాల పాలు అవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా ఊక ఉన్నచోట లోడింగ్ చేయకుండా ప్రధాన రహదారిపై లారీని పెట్టి దాంట్లో డోజర్ సహాయంతో లోడింగ్ చేస్తూ రోడ్డుపై ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తున్నారు. అదేవిధంగా లోడింగ్ సమయంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికుల కళ్ళల్లో ఊక పడి ఇబ్బంది కలిగి ద్విచక్ర వాహనాలతో రోడ్డుపై పడి గాయాలపాలైనట్లు సందర్భాలు ఉన్నాయని ప్రయాణికులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్ నిర్వహిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులు, సివిల్ సప్లై,అధికారులను గ్రామస్తులు,ప్రయాణికులు కోరుతున్నారు.

## ఆశ్రమానికి గ్యాస్ స్టవ్ వితరణ..

**జమ్మికుంట, నవంబర్ 02( మన వార్త ప్రతినిధి):**




సత్య సాయి సేవాసమితి అనాథ శరణాలయానికి గ్యాస్ స్టవ్ ను అందజేశారు. మునిసిపల్ పరిదిలోని కొత్తపల్లి లోని స్పందన అనాథ శరణాలయంలో గత కొద్ది రోజుల క్రితం గ్యాస్ స్టవ్ చెడిపోయి వంట వండడం కొరకు నిర్వాహకులు చాలా ఇబ్బందులు పడుతున్న విషయం సత్యసాయి సేవా సమితి దృష్టికి వెళ్ళగా సేవాసమితి అధ్వర్యంలో దీపావళి కానుకగా ఒక నూతన గ్యాస్ స్టవ్ ను ఆశ్రమ నిర్వాహకులకు అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని అనించిన సేవా సమితికి ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అనాజిపూర్ ఎల్లమ్మ దేవాలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు



**గజ్వేల్ నవంబర్ 02( మన వార్త ప్రతినిధి జి మురళి)**
సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం అనాజీపూర్ ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసి కెమరాలని శనివారం తొగుట సిఐ లతీఫ్ రాయపోల్ ఎస్సై రఘుపతి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, నేరాలు తగ్గుతాయని ఇటీవల దేవాలయాల్లో దొంగతనాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్క గ్రామంలో అలాగే దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాయపోల్ మండల అధ్యక్షుడు హరికృష్ణ గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హాంకాంగ్ లో యంగ్ ఏషియన్ సైంటిస్ట్ ఫాలోషిప్ 2024 అవార్డు అందుకున్న వేములవాడ వాసి..




**వేములవాడ, నవంబర్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కు చెందిన యువకుడు యంగ్ ఏషియన్ సైంటిస్ట్ ఫాలోషిప్ 2024 అవార్డును అందుకున్నాడు. హాంకాంగ్ లో, జరిగిన అవార్డు వేడుకల్లో భారతదేశం తరఫున వేములవాడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజి జైపాల్ రెడ్డి సోదరుడు గంజి మహిపాల్ రెడ్డి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిపాల్ రెడ్డికి శుభాభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తపరిచారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పలు ఆహ్వానాలు

**కుత్బుల్లాపూర్,నవంబర్,02,(మన వార్త)**



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ నియోజకవర్గ పరిధిలో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

## కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**గజ్వేల్ నవంబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**



సిద్దిపేట జిల్లా నూతన డిఎంహెచ్ ఓ గా డాక్టర్ పల్వన్ కుమార్ బాధ్యతలు చేపట్టారు శనివారం కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని ఓపి వైద్య సేవలు పెంచాలని సాధారణ డెలివరీలు పెంచాలని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండాలని లేనిచో కఠిన చర్యలు తీసుకో బడునని హెచ్చరించారు. అనంతరము రికార్డ్స్ పరిశీలించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది వారితో పాటు వెంట ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఆనంద్. డాక్టర్ నారాయణరావు డాక్టర్ శ్రీకళ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్. గజ్వేల్ డాక్టర్. రేవతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ వాక్యలపై..

**-వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు పత్రిక సమావేశం..**

**వేములవాడ, నవంబర్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ తనను పార్లమెంట్ ప్రజలు ఎక్కడ మరిచిపోతున్నారో అని ఒక ఆవేదనతో నేడు సిరిసిల్లలో ప్రెస్ మీట్ పెట్టి బండి సంజయ్ పై చేసినటువంటి వ్యాఖ్యలు పూర్తిగా హాస్యాస్పదం అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం



లో ఉన్నప్పుడు తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నిసార్లు వచ్చిన కనీసం ప్రధానమంత్రిని వెళ్లి కలవకుండా తెలంగాణ అభివృద్ధికి సహకరించిన కేంద్రాన్ని చాలాసార్లు బదనాం చేసే కార్యక్రమాలు చేసిన బిఆర్ఎస్ నేడు కేంద్రంపై చేసినటువంటి వ్యాఖ్యలు వారికి ఉన్న అవగాహన లోపం పూర్తిగా కనిపిస్తుందని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటుకు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వారి పాదయాత్రలో పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించడం జరిగింది. కోవిడ్ లాంటి క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని పార్లమెంట్ ప్రజలకు పూర్తిస్థాయి అందుబాటులో ,ఉండి పార్లమెంటు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నటువంటి బండి సంజయ్ కి కేంద్రం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కేటాయించి పార్లమెంట్ ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి అవకాశం కల్పించిందను వారు మరింత కృషిచేసి ప్రజలకు చేరువవుతున్నారని అక్కసుతో నేడు బోయినపల్లి వినోద్ కుమార్ చేసినటువంటి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు తెలంగాణ యువతను మత్తుకు బానిసలు చేసి అనేకమైన వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసి వంచించిన సంగతి తెలిసిందే అన్నారు. దానికి తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున బుద్ధి చెప్పి వారిని ఇంటికి పంపడం జరిగిందనీ విమర్శించారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర సకుటుంబ సర్వే చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించింది అదేవిధంగా, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిగా విఫలమై ఆరు గ్యారెంటీలు అమలుకు నోచుకోలేక ఈరోజు ఇంటింటి సర్వే ద్వారా ఈ ప్రభుత్వం ప్రజలను మరొకసారి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన కనీసం కాంగ్రెస్ పార్టీపై ఒక్క మాట మాట్లాడకుండా టీఆర్ఎస్కు బీటీ అయినటువంటి కాంగ్రెస్ను ప్రశ్నించడం మానేసిన బోయినపల్లి వినోద్ కుమార్ మీరు ఒకసారి ఆలోచించుకోవాలి మీ నాయకులు కేటీఆర్ పాదయాత్ర చేస్తా అంటున్నారు. ఆలోచించుకొని నిర్ణమీరు ప్రెస్మీట్లో పెట్టిది మాట్లాడే ముందు జాగ్రత్తతో మాట్లాడండి ఎందుకంటే ఎక్కడుంది బిజెపి అన్న మీరు అదే బిజెపి చేతిలో ఓడిపోయినారు. గమనించగలరు అని మీడియా ద్వారా మిమ్మల్ని హెచ్చరిస్తా ఉన్నాము ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జూలై పాషా , నామాల శేఖర్, నేరెళ్ళ సాయి, రేగుల శ్రీకాంత్, సగ్గు రాహుల్,నగేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..



**-ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి..**

**వేములవాడ, నవంబర్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళు ళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రారంభించని 73 కొనుగోలు కేంద్రాలను సాయంత్రం నాటికి ప్రారంభించాలని కలెక్టర్ జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఖీమ్యా నాయక్, డిఎం సివిల్ సప్లై రజిత, డి.సి ఎస్. ఓ. వసంత లక్ష్మి ,డి సి ఓ రామకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఛైర్పెర్సన్ జె. శ్రీనివాసరావు..



**వేములవాడ, నవంబర్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగిరెడ్డి మండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకులు బి. తిరుపతి రావు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట పి. ఆర్. ఓ ఎడ్ల శివ సాయి ,వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే



**-డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**

**ఇల్లంతకుంట నవంబర్: 02( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని వెల్జిపూర్ గ్రామం నుండి కరీంనగర్ కు బస్సు సేవలు లేనందున ప్రజలు ఆందోళన చెందారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు వినతి పత్రం అందజేయగా వెంటనే దానికి సహకరించి తొందర్లోనే ఇచ్చిన హామీని నెరవేర్చి శనివారం రోజున వెల్జిపూర్ నుండి కరీంనగర్ కు బస్సు సేవలు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వోరగంటి



**ఇల్లంతకుంట నవంబర్: 02(మన వార్త ప్రతినిధి బొంగోనీ రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని దుర్శెట్టి లింగవ్వ,స్థానిక డీలర్ నయీమ్ భార్య నయీమా,వంతడుపుల గ్రామానికి చెందిన నల్లగొండ చంద్రయ్య మరణించగా వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బట్టి చంద్రమౌళి,ప్యాక్స్ మాజీ చైర్మన్ గజ్జల రాజశేఖర్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల నాయకుడు అవారి బాలయ్య,చౌక ధరల దుకాణం డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గంద్ర బాలకృష్ణ రావు,సత్యనారాయణ,లక్ష్మారెడ్డి,బాలకృష్ణ,మామిడి నారాయణ,అంజయ్య,దాసు వివిధ దళిత సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం



**కార్యక్రమంలిఅక్టోబర్ 2 మన వార్త ప్రతినిధి.**

తలకొండపల్లి మండల కేంద్రంలోనిరాంపూర్ గ్రామం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నూతన దర్మకర్తల ప్రమాణ స్వీకారం. కార్యక్రమం ముఖ్య అతిథులుగా కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేయడం జరిగింది అదేవిధంగా చైర్మన్ నియమితులైన పవన్ కుమార్ రెడ్డి కి డైరెక్టర్ లకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి గారు టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి.ఎంపీపీ రఘురాములు శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి గ్రామం మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ తమ్ముడు ఫోన్ లో మాట్లాడు వెంకటయ్య గ్రామ పెద్దలు శ్రీనివాసచారి కృష్ణా రెడ్డి. కృష్ణ. నర్సింలు గౌడ్.మరియు గుడి స్నేలత మరియు ఎండోమెంట్ ఆఫీసర్స్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్తల శ్రీనివాసరావును ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ మండల్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 2 (మన వార్త ప్రతినిధి)**

ఈరోజు సుజాతనగర్ మండల పర్యటనలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి శేఖర్ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ మరియు కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనటవంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం మోహన్ రావు చిమట నాగేశ్వరరావు లోశెట్టి నాగార్జున పైడా రాజేంద్రప్రసాద్ మడిపల్లి శ్రీను అజ్మీర బైరు సాంబయ్య కోరబోయిన నాగేశ్వరరావు భాస్కర్ రని రామరాజు షేక్ సత్తార్ మియా కోమారి రవీందర్ గుగులోతు కోటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ స్థాయి పోటీలకు ఎంపికైనకొత్తపెల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు



**గంభీరావుపేట నవంబర్ 2 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు 29న ఫండస్ పాఠశాల కరీంనగర్ లో క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఉష పోటీలు నిర్వహించడం జరిగింది. అండర్ 17 ఉషు క్రీడలో జెడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి విద్యార్థులు పాల్గొని40 కేజీ విభాగంలో పార్థసారథి 9 క్లాస్ బంగారు పతకం సాధించడం జరిగింది. 44 కేజీ విభాగంలో శ్రీరామ్ నైన్త్ క్లాస్ బంగారం పతకం సాధించడం జరిగింది. 48 కేజీ విభాగంలో శ్రీకృష్ణ నైన్త్ క్లాస్ బంగారు పతకం సాధించడం జరిగింది. 52 కేజీ విభాగంలో లక్ష్మీ సందీప్ నైన్త్ క్లాస్ బంగారు పతకం సాధించడం జరిగింది. 62 కేజీ విభాగంలో అభిషేక్ నైన్త్ క్లాస్ వెండి పతకం సాధించడం జరిగింది. దీనిలో బంగారు పతకం సాధించిన విద్యార్థులు నవంబర్ 2 వ తేదీన మహబూబాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి ఉష క్రీడా పోటీలలో పాల్గొంటారు. పీడ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల పిడి భాను విద్యార్థులను అభినందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## పోరాటాల ఫలితంగా సాంఘీక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు డైట్ ,కాస్మోటిక్ చార్జిల పెంపు



**-బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**గజ్వేల్ నవంబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

డిబిఎఫ్ తో పాటు దళిత,బిసి,విద్యార్థి సంఘాల పోరాటం ప్రయత్నాలతో హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.శనివారంనాడు గజ్వేల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా పి శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం డైట్,మెస్ చార్జీలు పెంచకుండా కాలయాపన చెసి విద్యార్థులకు అన్యాయం చెసిందన్నారు.డైట్ చార్జీలు బాలికలకు మరియు బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ. 2100కు పెంచారని వివరించారు.కాస్మోటిక్ చార్జీలు బాలికలకు3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175కు ,8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275లకుబాలురకు3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు ,8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచుతూ 10 రొజులలో అమలులొకి తీసుక రావాలని అదేశించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ విటిని పకడ్బందిగా అమలుచేసి విద్యార్థుల జీవితాలలో వెలుగులు డైట్,మెస్ చార్జీలను పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అద్దె భవనాలలో నడిపిస్తున్న పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు రాచకొండ వెంకటేశం, డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జర్నలిస్ట్ పుట్ట రాజు,జామాత్ ఇస్లామిక్ అర్గనైజర్ కాశీం,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,తూర్పు యాదగిరి,రాచకొండ రవి,జెగ్గ కిషన్,సత్యనారయణ,మంద స్వామి, డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు దుబాష్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండ మండల అభివృద్ధి విషయం లో ఇవాళ ఎంపీ డీకే అరుణమ్మ ని కలిసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**నవంబర్ 2 మన వార్త ప్రతినిధి**



మండల కేంద్రము లో డివైడర్ లేనందున తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా మండల ప్రధాన రహదారికి 3 కిలో మీటర్ల డివైడర్ తో కూడిన పోర్ లైన్ ను ఏర్పాటు చెయ్యమని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తో పాటు మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఎంపీ ని కోరడం జరిగింది దానికి వారు వెంటనే స్పందించి నేషనల్ హైవే ఎక్షగిటివ్స్ ఇంజనీర్ రమేష్ నీ ఎస్టిమెంట్ కోసం పంపడం జరిగింది అదే విధంగా పలు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను ఎంపీతో మాట్లాడటం జరిగింది. విశ్వకర్మ స్కీమ్ అప్లై చేసుకున్న లబ్ధిరాలకు వెంటనే లబ్దిదారులకు అందేలా చూడాలి అని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ గారితో పోన్ లో మాట్లడటం జరిగింది రైతులు కరెంట్ ట్రాన్స్ఫర్ ల కోసం డి డి లు కట్టిన 6 నెలలు అవుతున్నా రైతులకు ఇంకా ట్రాన్స్ఫర్మర్ లు అందలేదు అని నాగర్ కర్నూలు జిల్లా కరెంట్ అధికారితో మాట్లాడి వెంటనే రైతులకు ట్రాన్స్ఫర్మర్లు అందించాలని కోరడం జరిగింది.

## అప్పెరల్ పార్కు గోదాములలో ధాన్యం నిల్వకు చర్యలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**రాజన్న సిరిసిల్ల, నవంబర్-02 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని అప్పెరల్ పార్కు గోదాములలో నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు.శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంటర్మీడియట్ గోదాముల్లో ధాన్యం నిల్వ చేసేందుకు అనుకూలంగా ఉన్న అప్పెరల్ పార్క్ గోదాములను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో రైతుల వద్ద నుంచి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని భద్రపర్చేందుకు ఇంటర్మీడియట్ గోదాములను పరిశీలించామని, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ అప్పెరల్ పార్క్ గోదాములలో 3 లక్షల మెట్రిక్ట్ టన్నులకు పైబడి నిలువ చేసే సామర్థ్యం కలదని పేర్కొన్నారు.

## ప్రతి పారిశుధ్య కార్మికుడు నా కుటుంబ సభ్యుడే...



**-ఇన్స్యూరెన్స్ తప్పకుండా చేసుకోవాలి...**

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట, నవంబర్ 02, (మన వార్త నిది):**

ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుడు నా కుటుంబ సభ్యుడు, సభ్యురాలే అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఇన్స్యూరెన్స్ స్కీమ్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మనం చేస్తున్న పనికి నామోషీగా ఫీల్ కావద్దని, ప్రతి పారిశుధ్య కార్మికుడు జమ్మికుంట పట్టణానికి కుటుంబ పెద్ద అని ఆయన అన్నారు. మీరు బాగుంటేనే మున్సిపాలిటీ బాగుంటుందన్నారు. మున్సిపాలిటీల్లో తగిన వాహనాలు లేవని అవి తొందర్లోనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల విధిగా ఐదోవ తేది లోపే జీతాలు వస్తున్నాయన్నారు. ప్రతి కార్మికుడు తన కుటుంబ సభ్యుడేనని ఆయన అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఒక పారిశుధ్య కార్మికుడు మరణిస్తే ఆయన కుటుంబానికి ఇన్స్యూరెన్స్ ఏం లేకపోవడం వల్ల ఏమి లాభం జరగలేదు. అదే ఇన్స్యూరెన్స్ చేసుకుంటే ఈ రోజు ఆ కుటుంబానికి 2లక్షల రూపాయలు ఇన్స్యూరెన్స్ వచ్చేదన్నారు. కావున ప్రతి కార్మికుడు ఇన్స్యూరెన్స్ విధిగా చేసుకోవాలి. మనం చనిపోయిన మన కుటుంబానికి అండగా ఉండేందుకు ఈ ఇన్స్యూరెన్స్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూనిసెఫ్ సభ్యుడు ఫణీంద్ర కుమార్, జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కిషన్ స్వామి, కో ఆర్డినేటర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మహేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మాతంగి నరేష్, జవాన్లు, మున్సిపల్ కార్మికులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్దూరు కేజీబీవీ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**-విద్యార్థినులతో పాఠ్యాంశాలు చదివించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)నీ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఎనిమిది, తొమ్మిది తరగతులు కొనసాగుతూ ఉండగా తరగతి గదుల్లోకి వెళ్లి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు 8వ తరగతిలోఇంగ్లీషు పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయురాలు బోధిస్తుండగా తరగతి గదిలో కలెక్టర్ కూర్చుండి పరిశీలించారు. పలువురు విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యాంశాలు చదివించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సోషల్ తదితర అంశాలపై పట్టు సాధించేలా ప్రతిరోజు చదివించడం రాయించడం చేయాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పావని కి సూచించారు.

# ఎమ్మెల్సీ వెంకట్ పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, నవంబర్ 02( మన వార్త ప్రతినిధి):**
ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ గ పుట్టినరోజు వేడుకలు జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అద్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన చేశారు. ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం డి ఇమ్రాన్ అద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి బాణాసంచా పెద్ద ఎత్తున పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బల్మూర్ వెంకట్ గత పది సంవత్సరాలుగా విద్యార్థి నాయకుడుగా ఎన్నో ఉద్యమాలు చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించారని చెప్పారు.గత టి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసిన నాయకుడని గత ప్రభుత్వం బల్మూర్ వెంకట్ పై సుమారు ఎనభై కేసులు పెట్టీ ఇబ్బందులు పెట్టినా అదరక బెదరక టి ఆర్ ఎస్ ప్రభుత్వాన్నీ నిలదీశాడని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బల్మూర్ వెంకట్ చేసిన సేవలను అదిష్టానం గుర్తించి అతనికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ లో కష్ట పడ్డవారికి పదవులు వస్తాయి అనటానికి బల్మూర్ వెంకట్ నిదర్శనం అని తెలిపారు.వెంకట్ కు బాధ్యతలు పెరిగాయని హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ,అన్నీ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడని చెప్పారు. మరిన్ని ఉన్నత పదవులు చెపట్టాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం డి. సలీం,చిన్నింటి నాగేంద్ర,ఎగ్గని శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,పోతుల శ్రీనివాస్,చిలివేరి రాజమౌళి,ఉప్పుల సాంబశివరెడ్డ ,చంచెల శ్రీనివాస్,గొట్టె ప్రభుదాస్, గుర్రపు ప్రవీణ్,కుతాడి రాజయ్య,గుల్లి మొగిలి,గడ్డం రమేష్,పనికెల శ్రీకాంత్, జియా ఉల్ అలి,అకినపెల్లి మహేందర్, తదితరులు పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై పొంగులేటి కీలక వ్యాఖ్యలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 2 ( మన వార్తా ప్రతినిధి)**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారుల కోసం ఒక యాప్ డిజైన్ చేసినట్లు పేర్కొన్నారు. నాలుగు దశల్లో ఇండ్ల కేటాయింపు చేపట్టనున్నట్లు చెప్పారు. 400 చదరపు అడుగులలో ఇల్లు నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలం ఉన్నవారికి దశల వారీగా రూ. 5 లక్షలు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇంటి యజమానిగా మహిళలను ఎంపిక చేస్తున్నామని ప్రకటించారు

## మంత్రి పొంగులేటికి షాక్ ఇచ్చిన సీనియర్లు ఆయా అంశాలపై హై కమాండ్ కు ఫిర్యాదు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 2( మన వార్తా ప్రతినిధి)**
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సీనియర్ నేతలు ఊహించని షాక్ ఇచ్చారు. ఆయనపై హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. పొంగులేటి అన్ని విషయాల్లో కలగజేసుకుని పార్టీకి ఇబ్బందిగా మారాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆయనను కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బంది తప్పదని వారు హైకమాండ్ కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల దీపావళికి ముందు రాష్ట్రంలో పొలిటికల్ బాంబులు పేలబోతున్నాయంటూ పొంగులేటి కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ముఖ్యనేతలు ఎవరైనా అరెస్ట్ కావొచ్చంటూ హింట్ ఇచ్చారు. దీంతో మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. ఏం జరగబోతుందోనని అంతా ఆసక్తిగా ఎదురు చూశారు.కానీ.. దీపావళి ముగిసినా అలాంటిదేమీ జరగలేదు. అయితే.. ఇది పొంగులేటి సొంత కామెంట్స్ అని పార్టీకి సంబంధమే లేదన్న చర్చ గాంధీభవన్ వర్గాల్లో సాగుతోంది. పార్టీ, ప్రభుత్వంలో ఎలాంటి చర్చ చేయకుండా ఇలాంటి కామెంట్లు చేయడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇంకా ప్రభుత్వంలోనూ తాను నంబర్. 2 అనేలా పొంగులేటి వ్యవహరిస్తున్నాడని సీనియర్ నేతలు పొంగులేటిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టులన్నీ ఆయన సొంత కంపెనీకే వెళ్లడం సరికాదన్న అభిప్రాయం సైతం వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది.

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలకు న్యాయం చేయడానికి కులాల సర్వే

**అక్టోబర్ 2 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర సామాజిక.ఆర్థిక.విద్య.ఆరోగ్య.రాజకీయ.కులాల సర్వే మీద ఈరోజు కల్వకుర్తి క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగ్యస్వాములు అవ్వాలని ముఖ్యంగా కార్యకర్తలు 10 మంది వరకు ఇందులో భాగ్యస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలోనే కుల గర్జనపై స్పష్టమైన ప్రకటన చేశారని సామూహిక న్యాయం కోసం ఆయన కృషి చేశారని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని ప్రజలందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అప్పుడే మనం అనుకున్న సామూహిక న్యాయం ప్రతి ఒక్కరికి దక్కుతుందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు కుల గణన పైన సందేహాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# 1962 సంచార పశు వైద్య సేవలు మూగా జీవాలకు భరోసా..



**హుజురాబాద్,నవంబర్02( మన వార్త ప్రతినిధి):**
రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని అత్యవసర పరిస్థితుల్లోలాగే మూగ జీవాలు ప్రమాదాలు గాయపడిన సేవల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు గ్రామాల్లో పాడి రైతుల మన్న నలు పొందుతూ విరామ మెరుగని సేవలు అందిస్తున్నాయి. ఒక ఉచిత ఫోన్ కాల్ తో అనారోగ్యంతో బాధపడుతున్న మూగజీవాల చెంతకు పశు వైద్య సిబ్బంది చేరి వైద్య పరీక్షలు నిర్వహించి, అక్కడికక్కడే చికిత్సను అందిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 1962 పశు వైద్య సంచార వాహనం ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి చేరుకొని మూగజీవాల వ్యదను అర్థం చేసుకొని సేవలు అందిస్తున్నారు. ప్రసవ వేదనతో, అనారోగ్యంతో బాధపడుతున్న, ప్రమాదాల గాయపడిన మూగజీవాలకు తక్షణ వైద్య సేవలు అందిస్తున్నారు హుజురాబాద్ 1962 సిబ్బంది, ఇటీవల హుజరాబాద్ మండల్ వెంకటరావుపల్లి గ్రామంలో చిన్న బర్రె దుడ్డేకు ప్రమాదంలో కాలు విరగగా యజమాని అయిన భాస్కర్ 1962 సిబ్బందికి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి ఆ బర్రె దుడ్డేకు పిఓపి చేసి దాని ప్రాణాలను నిలబెట్టారు . ఇదే మండలానికి చెందిన కాట్రపల్లి గ్రామవాసి ఐలయ్య యొక్క పాడి గేదే కొమ్ము విరగగా సమాచారం అందిన వెంటనే డాక్టర్ అరవిండ్ తన సిబ్బందితో హుటాహుటిన వెళ్లి అక్కడికక్కడే శాస్త్ర చికిత్స చేసి ఆ మూగ జీవికి ఆయు పోశారు .మూగజీవాల పట్ల స్పందిస్తు సేవలందిస్తున్న పశువైద్యులు డాక్టర్అరవింద్ తన సిబ్బందితో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మూగజీవాల సంరక్షణకు ముందుండి వైద్య సేవలు అందించడం పట్ల నియోజకవర్గంలోని రైతన్నలు ఆనందం వ్యక్తం చేసి 1962 సిబ్బందిని అభినందిస్తున్నారు .అరవింద తో పాటు పారావేట్ సాయి శ్రీ ,హెల్పర్ మేకల వెంకటస్వామి ,పైలెట్ శివ కోటి కలిసి మూగజీవాలకు సంబంధించి ఏ సమాచారం తెలిసిన వెంటనే స్పందించడం పట్ల నియోజకవర్గంలో హర్షాతిరేఖలువ్యక్తం అవుతున్నాయి .నోరులేని మూగజీవాలపై ప్రతి ఒక్కరు ప్రేమ అనురాగం కనపరిస్తే తమతోపాటు భూ ప్రపంచం పైన ప్రతి ప్రాణికి బతికే హక్కును కల్పించిన వారమవుతానని ప్రతి ఒక్కరు గుర్తురుగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది .

# విద్యార్థులకు అలర్ట్. ఈ నెల ఆరు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకే క్లాసులు



**గంభీరావుపేట నవంబర్ ,2,మన వార్త ప్రతినిధి**
ఈ నెల 6 నుంచి తెలంగాణ ప్రభుత్వం(తెలంగాణ గౌట్ కులగణన చేసేందుకు అన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం 80వేల మంది సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇందులో అత్యధికంగా స్కూల్ ఎడ్యుకేషన్(స్ స్కూల్ ఎడ్యుకేషన్ ) పరిధిలోని ప్రైమరీ స్కూల్ టీచర్లు, హెడ్మాస్టర్లు ఎక్కువగా ఉన్నారు. దాదాపు 40వేల మంది ఎస్‌జీటీ(జీఎస్టీ ), పీఎస్‌హెచ్ఎం(పి హెచ్ ఎం )లను సర్వేలో ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు విద్యాశాఖ(డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ )ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం(బుర్ర వెంకటేశం ) ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సర్వేలో విద్యాశాఖ పరిధిలోని ప్రైమరీ స్కూల్ టీచర్లతో పాటు ఎంఆర్సీ(ఎంఆర్సి ) సిబ్బంది, ఎయిడెడ్ నాన్ టీచింగ్ సిబ్బంది సేవలను వినిగియోచుకోనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సర్వేలో అత్యధికంగా టీచర్లు పాల్గొంటుండటంతో.. ఈ మూడు వారాల పాటు ప్రాథమిక పాఠశాల్లో మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే క్లాసులు నిర్వహిస్తారు. ఆ తర్వాత పాఠశాల సిబ్బంది ప్రభుత్వ సర్వేలో పాల్గొననున్నారు.

# శంకరపట్నంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు



**శంకరపట్నం,అక్టోబర్ 02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద ఎన్,ఎస్,యు,ఐ మండల అధ్యక్షుడు ఎండి అయాన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎన్,ఎస్,యు,ఐ పక్షాన పోరాడుతూ,,ఎన్,ఎస్,యు,ఐ రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా అంచెలంచెలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో బల్మూరి వెంకట్ మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. అలాగే ప్రజలకు సేవలు అందిస్తూ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్లేపెల్లి రాజయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి హిసామొద్దీన్, మహమ్మద్ షారుక్,ఎండి ఆదిల్,ఫారూక్,యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 2 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి రైతులు సీసీఐ కేంద్రాలను సద్విని చేసుకోవాలిదళారులను నమ్మి మోసపోవద్దుసీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేనిసుజాతనగర్ సీసీఐ ద్వారా రైతులు తమ ప్రత్తిని అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను సద్విని చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావుతెలిపారుశనివారం సుజాతనగర్ మండలంలోని దేలమడుగు గ్రామంలో గల మంజిత్ కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు0ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వం మద్దతు ధర 7521 ఉందని రైతులు తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలి అని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారురైతులను తేమ శాతం పేరుతో రైతులను వెనక్కి పంపించకుండా ఇబ్బందులకు గురి చేయవద్దని మార్కెట్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధ్యత వహించాలని సూచించారు జిల్లాలో 4 కొనుగోలు కేంద్రాలలో మన ప్రాంతంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారురైతు వేదికలలో రైతు సమస్యలపై మాట్లాడేటప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ రైతు సమస్యలపై చర్చించాలన్నారు సీసీఐ కేంద్రంలో తెలుగులో మాట్లాడే సి సి ఐ అధికారులను నియమించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారుకార్పొరేషన్ ప్రక్రియ జరగడం సంతోషకరమని దాని వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారుఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు సొసైటీ చైర్మన్ మండే హనుమంతురావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు తాసిల్దార్ శిరీష ఏవో నర్మదా ఎంపీడీవో భారతి సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు నాయకులు తాళ్లూరి ధర్మారావు తాళ్ల వెంకటేశ్వర్లు వీర్ల మల్లేష్ బొడ్డు కేశవరావు వీర్ల దుర్గాప్రసాద్ కుమారి కృష్ణ కాంగ్రెస్ సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**–ఉత్తర తెలంగాణ మహిళ కళాకారుల కన్వీనర్ వైద్యుల రజిత రెడ్డి..**



**శాయంపేట (మన వార్త నవంబర్ 2)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కళాకారులకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉత్తర తెలంగాణ మహిళా కళాకారుల కన్వీనర్ వైద్యుల రజిత రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ కళాకారుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో పల్లెల్లో కళాకారులం గొంతు విప్పి, గజ్జె కట్టి, ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక పాత్ర పోషించామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ఉద్యమ కళాకారులని, పక్కకు పెట్టి ఉద్యమంలో పాల్గొని వారికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. నిజమైన ఉద్యమ కళాకారులను గుర్తించి, ఉద్యమ సమయంలో పాల్గొన కళాకారులకి న్యాయం చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం, మాట నిలబెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకి న్యాయం చేయాలని కోరారు.ఉద్యమ కళాకారులం కోర్టుకెళ్లిన కూడా న్యాయం జరగలేదని తెలిపారు.సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా 10 లక్షల సబ్సిడీ రుణం ఇవ్వాలని, ఉద్యమ వృద్ధ కళాకారులకి 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరంగల్ రైల్వే స్టేషన్ దగ్గర బాపూజీ హాల్ లో ఉదయం 11:00 గంటలకి ఈ నెల 5న జరిగే వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమ కళాకారుల సదస్సుని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉద్యమ కళాకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ యెల్లా పోశెట్టి, ఇతర ఉద్యమ కళాకారుల విభాగానికి చెందిన కళాకారులు పాల్గొంటారని తెలిపారు.